THE ANDHRA PATRIKA - MADRAS

ఆంధ్రగ్రంథమాల పుస్తకములు
కండిశా రాజ్య చరిత్ర—పా పోమరాజుగారు 5—0—0
శ్రీ కుమారుడు నిఘంటిక యోగశాస్త్రము } Old copy 5—0—0
శ్రీ సూర్యనారాయణయోగిని
గాంధిగారి ఆత్మకథ 1-వ భాగము 5—0—0
,, 2-వ భాగము 5—0—0

ఆంధ్రపత్రిక

3/8/61

టూమోయిర్ (పిల్లల కథలు) 3—0—0
కౌంట్ ఆఫ్ మాంట్ క్రిస్టో (మొదటి భాగం) 3—8—0
,, ,, (రెండవ భాగం) 2—8—0
ప్యాకింగు పోస్టేజి ప్రత్యేకము
(రైల్వే పార్సెలుగా పంపవలసినవో దగ్గర రైల్వేస్టేషను తెలుపవలయును)
మా నేజరు, ఆంధ్ర గ్రంథమాల
7, తంబుచెట్టి వీధి — మద్రాసు

Regd. No. M, 1118 సంపుటం 38 సంచిక 327 FOUNDER : DESODHARAKA K NAGESWARA RAO సోమవారం 3-3-1952 వెల 1 అణా హోలీ 0-1-2.

మద్రాస్ ఎగువ శాసనసభ, స్టేట్ కౌన్సిల్ ఎన్నికల కార్యక్రమం

ఢిల్లీలో యూక్వెస్టు పత్రికి నెహ్రూ స్వాగతం, విజయలక్ష్మి, ప్రధాని, ఎలియబార్ యూక్వెస్టులు ఆసీనులైవున్నారు.

రాష్ట్రప్రభుత్వ ప్రకటన

27 న కోటలో అసెంబ్లీ సభ్యులప్రత్యేక సమావేశం

మదరాసు, మార్చి 2 లెజిస్లేటివు అసెంబ్లీనుండి మదరాసు లెజిస్లేటివు కవున్సిల్‌కు 24 గురు సభ్యులను రాజ్యపరిషత్ (కవున్సిల్ ఆఫ్ స్టేట్సు)కు 27 గురు సభ్యులను ఎన్నుకొనుటకు కార్యక్రమమును ప్రభుత్వం ప్రకటించింది

కార్యక్రమం వివరాలు: నామినేషనుల స్వీకరణ మార్చి 8 నుండి 18 తేదీ వరకు పనిదినాలలో ఉ 11-0 నుండి సా 3-0ల వరకు; పరిశీలన: మార్చి 14, ఉపసంహరణకు ఆఖరు తేదీ మార్చి 17 మధ్యాహ్నం 3-0లవరకు; ఓటింగ్ మార్చి 27 తేదీన ఫోర్టు సెయింట్ జార్జి కోటలోని శాసన సభాభవనంలో ఉదయం 9 నుండి మధ్యాహ్నం 1-0 వరకు, మధ్యాహ్నం 2-0 నుండి సాయంత్రం 5-0ల వరకు జరుగుతుంది

మదరాసు ప్రభుత్వ ప్రకటన వివరాలు భారత రాజ్యాంగంక్రింద మదరాసు లెజిస్లేటివు అసెంబ్లీ సభ్యులు గవర్నరుగారిచే నామినేటు చేయబడిన సభ్యునితో సహా లెజిస్లేటివుకవున్సిల్ కు 24 గురిని రాజ్య పరిషత్ కు 27 గురిని సభ్యులుగ ఎన్నుకోవలసి వుంది శాసనరీత్యా ఈ ఎన్నికలకు సంబంధించిన వుత్తర్వులు మార్చి 8 తేదీన అసాధారణ గెజెటులలో ప్రకటించి పత్రికలలోకూడా పెట్టడితేస్తారు ఎన్నికలు ప్రపోర్షనల్ రిప్రజెంటేషన్ పద్ధతిని ఓటు హార్వేడి విధానంద్వారా జరుగుతాయి మదరాసు లెజిస్లేటివు కవున్సిల్ డిప్యూటీ సెక్రటరీ రిటర్నింగ్ ఆఫీసరుగ వుంటారు

ఓటర్లు: మదరాసు లెజిస్లేటివు కవున్సిల్‌లోని 24 స్థానాలకు ఇటీవల ఎన్నికైన అయిన శాసనసభ్యులు గవర్నరుగారిచే నామినేటు చేయబడిన ఆంగ్లో ఇండియన్ సభ్యుడు ఓటర్లుగ వుంటారు రాజ్య పరిషత్‌లోని 27 స్థానాలకు భర్తీచేయుటకు పైన ఉదహరించిన శాసనసభ సభ్యులే ఓటర్లు

అభ్యర్థుల అర్హతలు: రాష్ట్రీయ అసెంబ్లీ ప్రజాప్రతినిధి సభ ఎన్నికలకు ఎన్నికలాధికారంలో పేర్కొన్న అవసరాలు ఈ ఎన్నికల్లోని అభ్యర్థులకు వర్తిస్తాయి

లెజిస్లేటివు కవున్సిల్‌లోని ఈ 24 స్థానములకు అధ్యర్థిగ వుండేవారు ఎన్నికలో ఓటు చేయుటకు అర్హతగల్గినవారై వుండరాదు కాని (1) భారతపౌరుడు అయివుండాలి (2) నామినేషన్ పత్రాలు చేయునాటికి 30 సంవత్సరాలకు తక్కువవయస్సు వుండకూడదు (3) ఆరోజుకు మదరాసు రాష్ట్రంలోని ఏదో ఒక ప్రజాప్రతినిధి సభ నియోజకవర్గంలో ఓటరు అయి వుండాలి

రాజ్యపరిషత్‌కు నిలబడే అభ్యర్థి (1) భారతపౌరుడుగ వుండాలి (2) నామినేషన్ పత్రాలు చేయునాటికి 30 ఏళ్ళకు తక్కువ వుండకూడదు (3) ఆరోజుకు మదరాసు రాష్ట్రంలోని ప్రజాప్రతినిధి సభ నియోజకవర్గంలో ఓటరు అయివుండాలి.

నామినేషనులు: మార్చి 8 నుండి 18 తేదీవరకు రిటర్నింగ్ ఆఫీసరుకు వారి కార్యాలయంవద్ద పనిరోజులలో ఉదయం 11-0 నుండి మధ్యాహ్నం 3 0ల వరకు పత్రాలు చేయవచ్చును మార్చి 18 తేదీ మధ్యాహ్నం 3 0 లు దాటినతరువాత వచ్చే నామినేషనులను నిరాకరించెదరు

నామినేషన్లను అభ్యర్థి స్వయంగానాని లేక వారి ప్రతిపాదకుడు, ఉపపాదకుల ద్వారాగానాని రిటర్నింగ్ ఆఫీసరుకు అందజేయవచ్చును అచ్చు వేసిన నామినేషన్ ఫారములు రిటర్నింగ్ ఆఫీసరువద్ద ఖరీదుకు దొరుకుతాయి ప్రజా ప్రాతినిధ్యచట్టం సెక్షన్ 152 (1) పనుసరించి రిటర్నింగ్ ఆఫీసరు వుంచే ఓటర్ల జాబితాకూడా ఖరీదుకు రిటర్నింగ్ ఆఫీసరువద్ద దొరుకుతుంది ఓటు చేయుటకు అర్హులైనవారే నామినేషన్ పత్రములకు ప్రతిపాదకుడు, ఉపపాదకుడుగ వుండ వల్లులు భర్తీకావలసినవని ఎన్నివుంటే అన్ని నామినేషన్ పత్రాలకు ప్రతిపాదకుడుగ లేక ఉపపాదకుడుగ వుండవచ్చును

లెజిస్లేటివు కవున్సిల్‌కు నిలబడే అభ్యర్థి 250/- లు, రాజ్య పరిషత్‌కు

(2-వ పేజీ చూడుడు)

లండన్‌లో అరెస్టయిన ముబారక్ ఆలీ

భారతదేశానికి పట్టుకొనిరావడానికి బొంబాయి పోలీసు ఉద్యోగి ప్రయాణం

బొంబాయి, మార్చి 1: ముబారక్ ఆలీ అనే ఒక హైద్రాబాదీని లండన్‌నుంచి పట్టుకు తీసుకురావడానికి బొంబాయి అసిస్టెంటు పోలీసు కమిషనర్ శ్రీ టి ఏ అడమ్స్ నేడు అచ్చటికి బయలుదేరి పోయారు

ఈ ముబారక్ ఆలీ తాను ఒక పెద్ద పారిశ్రామికుణ్ణని లండన్‌లో తిరుగుతున్నాడు అచ్చటి పోలీసులు ఇతణ్ణి అరెస్టుచేశారు ఇదివరలో ఇతనిమీద ఒకకేసు బొంబాయి హైకోర్టులో జరాయిందబడి వుంది దానికి సంబంధించిన కాగితాల నన్నింటిని పుచ్చుకొని, అడమ్సు లండన్‌కు బయలుదేరి పోయారు.

వనస్పతి నెయ్యి

ఢిల్లీ, మార్చి 1: వనస్పతి నెయ్యి వలను పాము తూకంగల పరమాణువు 0-0-9 చొ॥ పంజాబులోను, ఉత్తర ప్రదేశాలలోను, హెచ్చులోను, మధ్య ప్రదేశాలలోను మధ్య ప్రదేశాలలోను రాజస్థానులోనుతగ్గించడమైనదని ఇండియా ప్రభుత్వం ప్రకటించింది బెంగాలు, అస్సాం, ఒరిస్సా, బీహారు, మణిపూరు, త్రిపురాలలో పాము 1-1 0-0-6 చొ॥ తగ్గించడమైనదని ప్రకటించారు ఇతర రాష్ట్రాలలో వనస్పతి నెయ్యి యథాప్రకారంగానే ఉంటుందన్నారు, ఈ ఉత్తర్వు వెంటనే అమలులోకి వస్తుందని ప్రకటించారు.

ఈజిప్టుప్రధాని అలీమెహర్ పాషా రాజీనామా

వఫద్ పార్టీ మాజీసభ్యునికి రాజు ఆహ్వానం

కైరో, మార్చి 1 అలీమెహర్ పాషా ప్రధానిగా నెల రోజులక్రిందట ఈజిప్టులో ఏర్పడిన మంత్రివర్గం ఈవేళ రాజీనామా ఇచ్చింది ఫరూక్ రాజు వెంటనే హిలారీపాషా అనే మాజీవఫద్ పార్టీ సభ్యుణ్ణి పిలిపించి, నూతనప్రభుత్వం ఏర్పాటుచేయవలసిందిగా కోరారు

హిలారీపాషా మంత్రివర్గ నిర్మాణానికి అంగీకరించినట్లు తెలుస్తున్నది ఈ హిలారీపాషా వఫద్ పార్టీనుంచి కాలుసుకొలల క్రిందట బహిష్కృతుడైనాడు ఈయన వృత్తిరీత్యా న్యాయవాది వయస్సు దీని సంవత్సరాలు

ఆంగ్లో ఈజిప్షన్ రాయబారాలు (ప్రారంభం అవుతాయనగా, మెహర్ పాషా మంత్రివర్గం మాత్రంగా రాజీనామా ఇచ్చింది రాజుకు మంత్రివర్గానికి ముఖ్య ఒకానొక ముఖ్యవిషయంమీద అభిప్రాయభేదం కావటంవల్లనే వీరు ఈ రాజీనామా ఇచ్చినట్లు తెలుస్తున్నది ఆంగ్లో ఈజిప్షన్ రాయబారాలు ప్రారంభం అయేముందు పార్లమెంటు పనూ చేశాన్ని రద్దుచెయ్యాలా లేదా అనే విషయాన్ని సరించి ఈ అభిప్రాయభేదం ఫరూక్ రాజు మంత్రివర్గానికి ఇచ్చిన లేఖలోయా ఎ ఎ రైటి వారి చలహామీద పార్లమెంటు పనూ చేశాన్ని నెలరోజులవరకు రద్దుచేస్తు ఫర్మాన్ జారీచేశారని, దుష్పరిణామ నటుకంటి ఈ పరిస్థితిలో మంత్రివర్గానికి రాజీనామా ఇవ్వటంతప్ప గత్యంతరం లేకపోయిందనీ పత్రికలు వ్రాశాయి.

ఈ ఆకస్మిక సంఘటనా పరంపరకు తోడు మరొకచిత్రంగూడా జరిగింది రాజీనామా ఇవ్వటం విషయమై దర్బారు జరగనికి మంత్రివర్గం ఒకమూల అత్యవసరసమావేశం జరుపుతూ వుండగా, బ్రిటిష్ రాయబారి కార్యాలయం నుంచి మంత్రివర్గానికి ఒక ఉత్తరం వచ్చింది బ్రిటిష్ రాయబారి సర్ రాల్ఫ్ స్టీవన్సన్‌కు కార్యభారం చేసినదనీ, అందువల్ల ఈవేళ అయన పంపిస్తుంపులకు రాలేదనీ, ఆ సందేశం యొక్క సారాంశం

రాయబారాలు సరిగా ఇంతోగంటకు ప్రారంభం అవుతాయనగా ఈ సందేశం అందింది ఈజిప్టు రాజ్యాంగం ప్రకారం పార్లమెంటు సమావేశాన్ని 8 నెలల లోపలపాటు మొత్తం రెండు సార్లు పొడిగించడానికి అవకాశం వుంది అర్నెల్లు అయిన తర్వాత పార్లమెంటును విధిగా సమావేశపరచి తీరాలి, అల్లా సమావేశపరచని పక్షంలో మళ్లీ ఎన్నికలు పెట్టి కొత్త పార్లమెంటును సృష్టించాలి. రాజీనామా ఇవ్వడానికి నిశ్చయించిన అనంతరం అలీమెహర్ పాషా పత్రికలకు, మూడ్వా పత్రికలకు విడుదలిస్తూ ఒక ప్రకటన జారీ చేశారు.

తాను అధికారంలోకి వచ్చిన మొదటి రోజుల్లో పార్లమెంటును వాయిదా వెయ్యాలని అనుకున్నమాట నిజమేనని, కాని కైరో అల్లరులలో నష్టపడిన వ్యాపారస్థులకు 50 లక్షల పౌండ్లు పరిహారం, ఇవ్వాలనే ప్రభుత్వ బిల్లుకు పార్లమెంటు అంగీకరించిన మీదట ఆ ఆలోచనను తాము విరమించుకున్నామని మెహర్ పాషా ఆ ప్రకటనలో స్పష్టం చేశారు. అలీమెహర్ పాషా రాజీనామా ఇవ్వాలని నిశ్చయించడానికి ముందే ఆర్థిక మంత్రి అబ్దుల్ ముట్లల్, వాణిజ్య పారిశ్రామిక శాఖామంత్రి ఎమరీజేహాంశాఖా మంత్రి అహ్మద్ మెహ్రాజా ఎల్ మరాకే రాజీనామాలు వాపాలుచేశారు అలీమెహర్ పాషా స్థానే ప్రధాన మంత్రిగా ఏ స్వతంత్రుడు నియమించబడినా, వీరు ముగ్గురూ మళ్లా మంత్రులు కావటం భాయం అని అనుకుంటున్నారు కొత్త ప్రధాన మంత్రి హిలారీ పాషా 1942 నుంచి ఈ జాతీయ వఫద్ ప్రభుత్వంలో విద్యాశాఖామంత్రిగా పనిచేశారు మెహర్ పాషా మంత్రివర్గం రాజీనామా ఇచ్చినవెంటనే శాంతి సంరక్షణకు అదనపు సైన్యాలను నియమించటం జరిగింది

కైరోలో ప్రజలు ఉద్విగ్నులై వున్నారు క్షతిగలులు ఏమీ లేకుండానైనా వారి విషయ స్వరూపం తాల్చవచ్చునని పిస్తున్నది ఇస్మాయిలియాలోని ఒక జైలులో 100 మంది ఖైదీలు ఈ వేళ దొమ్మీ సాగించారు ఖైదీలను అదుపులోకి తేవడానికి పోలీసులు గాలిలోకి తుపాకులు పేల్చవలసి వచ్చింది ఏ ప్రభుత్వంతో సైనాపక రాయబారాలు జరపడానికి తాము సిద్ధంగా వున్నామని చెబుతూ బ్రిటిషు విదేశాంగ కార్యాలయం ఈ వేళ ఒక ప్రకటన చేసింది యెక్కడ ఎలాంటి అల్లర్లు జరిగిన అణచివేయడానికి బ్రిటిషు సైన్యాలు సిద్ధంగా వున్నాయని బ్రిటిషు సేనాని ఎర్స్కిన్ ఈ వేళ హెచ్చరిక చేశారు.

ఇస్మాయిలియాలోనూడా ప్రజలు చాలా ఉద్రిక్తులై వున్నారు

యూరోపియన్ ఇంటిగోడలమీద తిలుపులమీద ఈ వేళ ఏవేవో భయానకమైన నుడులు ఎర్రరంగుతో వ్రాసి వని కనిపించాయి

ఏ పార్టీకి చెందని స్వతంత్ర సభ్యుడు హిలారీపాషాను ఫరూక్ రాజు నూతన ప్రధానిగాను ఈజిప్టు మిలిటరీ గవర్నరు జనరలుగాను నియమించినట్లు ఈ వేళ అధికారికంగా ప్రకటించబడింది

యూరప్‌లో ప్రచ్ఛన్న యుద్ధ సమాప్తి?

—(o)—

టిటో విశ్వాసం

న్యూయార్కు మార్చి 1: బర్లిన్ సమస్యకు రాజ్యాంతర్గత జరుగుతున్న ప్రచ్ఛన్న యుద్ధంలో రష్యాకు పశ్చిమ రాజ్యాల మధ్య ఒక పరిష్కారం త్వరలోనే వచ్చునని మార్షల్ టిటో భావిస్తున్నారు

అయితే ఈ పరిష్కారం ఇరువర్గాలవారికి సంతృప్తికరంగా వుండదనడానికి వీలులేదు, అయినా యుద్ధంకన్న ఇట్టి పరిష్కారమే మేలనుకుంటున్నారు

బెల్గ్రేడ్‌లో ఆయన చెప్పిన ఈ మాటలను ఫిలిం మీదకు ఎక్కించి టెలివిజన్ ద్వారా ప్రచారంచేశారు

ప్రభుత్వాలు తలపెట్టేనిర్మాణకార్యక్రమాలలోకృషిక్ పార్టీతోడ్పాటు

పత్రికాప్రతినిధులతో రంగాగారిగోష్ఠి: ప్రధాని నెహ్రూ ప్రకటనపట్ల హర్షం

మదరాసు, మార్చి 1: మదరాసులో ప్రజాస్వామ్యంలో బలమైన ముఖ్య పార్టీలతో కూడిన ఐక్య ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పడాలనీ, అట్లు కలిసే పార్టీల వ్యక్తిత్వాలే భంగం కలుగకూడదనీ కృషిక్ లోక్ పార్టీ నాయకుడు శ్రీయుత ఎన్ రంగాగారు ఇవ్వాళ పత్రికాప్రతినిధులతో అన్నారు ఈ అభిప్రాయాన్ని విశదీకరిస్తూ రంగాగారు ఇలా అన్నారు: "రాష్ట్రవాసికి మా పార్టీ ఈ విషయమై ముందుగ కలుగచేసుకొని నూతన అసెంబ్లీలో అధిక సంఖ్యా బలముగల కాంగ్రెసుపార్టీవారికి, ఇతర పార్టీలకు ప్రజాస్వామ్యసంరక్షణ ఉద్దేశ్యంతో మనస్ఫూర్తిగ సంకీర్ణ ప్రభుత్వాను ఏర్పాటుచేయదలిస్తే అట్టిప్రభుత్వాన్ని బలపరుతామని స్పష్టంచేసి వుంది ప్రజాస్వామ్యమును యా పుమాపటమే ఆశయంగాగల కమ్యూనిస్టు పార్టి ప్రేరిత సంఘటనలలో చేరకుండా కూడా చెప్పివుంది ఐక్యమయ్యేపార్టీల వ్యక్తిత్వానికి అడ్డుదారి ఐక్య ప్రజాస్వామ్య ప్రభుత్వం మదరాసులో ఏర్పడుట అవసరమే మా పార్టీ దృష్ట్యా ఇతరపార్టీలు, కాంగ్రెసు కూడా వస్తున్నందుకు చాల సంతోషం వ్యక్తిత్వానికి భంగంలేకుండా ఇతర పార్టీలు కాంగ్రెసులో చేరిపోవచ్చని కొందరు పలికిబుచ్చుతున్న అభిప్రాయాలు కూడ అర్థరహితం కాకుండా వున్నాయి. వ్యక్తిత్వం సంపూర్ణంగా ప్రభుత్వంలోచేరి ప్రభుత్వ దర్శనలను విమర్శించుటకు డా, అంబేద్కర్, డా॥ శ్యామ ప్రసాద్ ముఖర్జీ ఎంతో కమంలో చిత్తశుద్ధిగల వారే కనుక తెలిసింది ఐక్య సంఘటన అంటే పా ఉద్దేశ్యంలో సంఘటనలోచేరే పార్టీలు ఒక కనీస అంగీకృత కార్యక్రమంలో పనిచేయటం అని అన్నారు

కృషిక్ లోక్ పార్టి నాయకుడు శ్రీ రంగాగారు వారివారి సిద్ధాంతాలకు భంగం కలుగకుండా కలిసిచేసుకోదగిన పనులు చాలా వున్నాయని ప్రధాన మంత్రిచేసిన ప్రకటనకు హర్షిస్తూ కోరి యెడల యూనియన్ ప్రభుత్వంగాని రాష్ట్రప్రభుత్వాలుగాని తలపెట్టే నిర్మాణాత్మకమూ, అభ్యుదయ ప్రణాళికల అమలుకు కృషికులోకపార్టీ సహకరించుటకు సిద్ధంగావుందని అన్నారు

కేంద్రంలోనూ, చాల రాష్ట్రాలలోను కాంగ్రెసు అధికారంలో వున్నందున సహకారం అర్థించవలసిన బాధ్యత కాంగ్రెసువారిదే వుందని రంగాగారన్నారు

ప్రధానమంత్రి అటువంటి మంచి సూచనచేసినా అయిన ప్రభుత్వమే తిప్పవారిని పడుస్తోంది ఉదాహరణకు కృషికులోక్ పార్టి నాయకుడు ప్రముఖ స్థానము ఆక్రమించివున్నందున ఆహార మంత్రి భారత్ కిసాన్ పంచాయతుకు బదులుగా కర్షకసంఘాలను ఏర్పాటు చేస్తూ వున్నారు రక్షణ సంఘం "భారత్ సేవాసంఘమును" ఏర్పాటు చేయదలచినట్లు శ్రీయుత జగిలాల్ నందా ప్రకటించిన మరుక్షణమే మా పార్టి అదేరీతిగా పోలిసుపార్టి సహకరిస్తామని తెలిపాము కాని ఇంతవరకు వారినుండి ప్రత్యుత్తరంలేదు తాము చేసిన మంచి సూచనను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలుజరిపేటట్లు ప్రధాన మంత్రి శ్రద్ధతీసుకోవాలని శ్రీ రంగాగారు అన్నారు

మదరాసు, మార్చి 2 మదరాసు నగరంలో యీ అదివారంనుండి రేషను అంగళ్లలో ధాన్యం ధరలు యీవిధంగా నుండగలవని నగర రేషనింగ్ ఆఫీసరు ప్రకటిస్తున్నాడు

1 కిలో రకం ఉప్పుడుబియ్యం లేదా పచ్చిబియ్యం రూ 0 13-8, 2వ రకం ఉప్పుడుబియ్యం లేదా పచ్చిబియ్యం రూ 0-10-0, గోధుమలు రూ 0-12-11.

పార్లమెంటు ఎన్నిక ఫలితాల ప్రకటన సమాప్తి

మొత్తం 489 లో కాంగ్రెస్‌కు 363 స్థానాలు

లక్నో, మార్చి 1 ఉత్తర ప్రదేశ్ లోని చివరి రెండు ఫలితాలు నేడు ప్రకటించబడటంతో పార్లమెంటులో ఎన్నికద్వారా భర్తీకావలసిన 489 స్థానాల ఫలితాలు పూర్తి అయినవి ఇందులో 363 స్థానాలు కాంగ్రెసుకే వచ్చినవి

వివిధ పార్టీలబలాలు—కాంగ్రెసు 38, కమ్యూనిస్టులు, వారి సహచరులు 27, సోషలిస్టులు 12, కె ఎం పి 10, గణతంత్ర పరిషత్ 5, హిందూ మహాసభ 4, అకాలిదళ్ 4, తమిళనాడు టాయిలర్స్‌పార్టీ 4, జనసంఘ 3, రామరాజ్యపరిషత్ 3, బీహార్ జార్ఖండ్ పార్టీ 3, మద్రాసు కామన్వీల్ పార్టీ 3, పెజెంట్స్‌వర్కర్స్ పార్టీ 2, షెడ్యూల్డ్ కాస్టు ఫెడరేషన్ 2, బీహార్ లోక్ సేవక్ సంఘ 2, కృషికార్ లోక్ పార్టి 1, ఫార్వర్డు బ్లాకు 1, రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ 1, ముస్లింలీగ్ 1, యునైటెడ్ సోషలిస్టు సంఘ 1, తిరువాన్కూర్ తమిళ కాంగ్రెసు 1, స్వతంత్రులు 36

అరుకును ప్రతినిధులను కాశ్మీర్ తరఫున, ఒకరిని అండమాన్, నికోబార్ ద్వీపాల తరఫున, మరొకరిని అస్సాం కొండజాతుల తరఫున రాష్ట్రపతి ప్రభుత్వాధ్యక్షుడు పార్లమెంటులో నియమిస్తాడు

ముఖ్యప్రదేశ్ శాసనసభ తుదిఫలితం కూడా నేడు విడుదలయింది అది కాంగ్రెసుకే వచ్చింది 288 మంది సభ్యులు ఉన్న ఆ శాసనసభలో పార్టీలబలం—కాంగ్రెసు 196, కె ఎం పి 8, రామరాజ్యపరిషత్ 8, సోషలిస్టు 3, పెజెంట్స్‌వర్కర్స్ పార్టీ 3, స్వతంత్రులు 21

ఒక ఆంగ్లో ఇండియన్ నామినేటెడ్ సభ్యుడుకూడా ఉన్నాడు

మణిపూర్ ఎలక్టరల్ కాలేజ్ ఎన్నికయిన కాంగ్రెసేతరులు తుగ్గురు కాంగ్రెసులో చేరటంవల్ల పార్టీబలం 18 అయింది

పెప్సూ ఎసెంబ్లీ కాంగ్రెసు నాయకుని ఎన్నిక

పాటియాలా, మార్చి 1 పెప్సూ ఎసెంబ్లీ కాంగ్రెసుపార్టీకి నాయకుడుగా ప్రస్తుత ముఖ్యమంత్రి కర్నల్ రఘువీర్ సింగ్ నేడు ఏకగ్రీవంగా ఎన్నిక అయినారు

సింహళంలో ద్వంద్వ పౌరసత్వం రద్దు

జాఫ్నాలోని 50 వేలమంది తమిళులకు దెబ్బ

కొలంబో, మార్చి 1: ఈ సింహళంలో ద్వంద్వ పౌరసత్వానికి స్వస్తి చెప్పబడుతున్నది ఈ సంవత్సరాంతానికి సీలోనులో ఎవరుగాని రెండు దేశాల పౌరసత్వాన్ని వహించి వుండేందుకు వీలులేదని అట్టివారు గ్రహీస్తే సీలోను పౌరసత్వాన్ని గ్రహించడంలేదా, దాన్ని వదులుకోవడం జరగాలని ఆ దేశం విదేశాంగమంత్రి నేడు ప్రకటించారుట

ఈ ఉత్తర్వువల్ల మలయాలో పుట్టిన జాఫ్నా తమిళులు దాదాపు 50 వేల మందిదాకా పౌరసత్వాన్ని కోల్పోవలసి వుంటుంది ఇంతవరకు వీరు సీలోను పౌరసత్వాన్ని, బ్రిటిష్ పౌరసత్వాన్ని గూడా వహించి వున్నారు

హిమాచల్ లెఫ్టినెంట్ గవర్నర్ పదవీ స్వీకారం

సిమ్లా, మార్చి 1: మేజర్ జనరల్ హిమ్మత్ సింహజీ నేటి ఉదయం హిమాచల్ ప్రదేశ్ లెఫ్టినెంట్ గవర్నరు పదవిని స్వీకరించారు.

దేవుడికే టోపీ వేయ దలచుకున్న పాల వ్యాపారి

కొలంబో, మార్చి 1: సింహళ మధ్యభాగంలో ఉన్న బందారవెల్ల పట్టణంలో ఒక పాల వర్తకుడు పాలలో నీళ్లు కలిపి అమ్ముతున్నాడని కేసు పెట్టబడ్డది ముద్దాయి తరపు న్యాయవాది ఆతణ్ణి తప్పించడంకోసం, ఆ పాలు దేవుడికి సమర్పించడానికి తీసుకుని వెడుతున్నాడే కాని ఎవ్వరికీ అమ్మటం లేదని వాదించాడు.

"ఓహో! మీ పార్టీ దేవుడికే టోపీ వేసే పనుడన్నమాట" అని అంటూ మేజిస్ట్రేటు ఆ వర్తకునికి 75 రూపాయల జరిమానా వేశారు.

పర్షియా నూనె తగాదా ఇప్పట్లో పరిష్కారమయే ఆశ లేదట

హెగ్రోన్, మార్చి 1: ఇంగ్లో-ఇరానియన్ నూనె తగాదాను గురించి పరిష్కారం ఇప్పట్లో సుదరవచ్చునన్న ఆశ ప్రస్తుతానికి కొంత చెడిపడినట్లు ఇచ్చట భావింపబడుతున్నది.

ప్రపంచ బ్యాంకు ఉపాధ్యక్షుడు రాబర్ట్ గార్నర్ లండన్‌లో ఈ తగాదా పరిష్కారం నిమిత్తం బ్రిటిష్ ప్రభుత్వంతో సమాలోచనలజరిపారు శుక్రవారం చాటితో ఇది ముగిసాయి అయితే, ఈ సంభాషణలు సఫలం కాలేదని, ఏవిధమైన పరిష్కారమార్గానికి బ్రిటిష్ వారుముఖ్యాన్ని చూపినట్లు కన్పించలేదని అచ్చటినుంచి వచ్చిన వార్తలవల్ల తెలుస్తున్నది

లండన్‌కు సమాలోచనల నిమిత్తం పోకముందు రాబర్ట్ గార్నర్ పర్షియా ప్రభుత్వంతో సమాలోచన జరిపారు అటు రాబర్ట్ గార్నర్, ఇటు పర్షియా ప్రభుత్వం కలిసి, ఈ సమాలోచనలు ఇంకా జరగవలసిన అవసరాన్ని గూర్చి సమష్టిగా ఒక ప్రకటన చేసివున్నందువల్ల పర్షియా ప్రభుత్వం పరిష్కారానికి సుముఖంగా వున్నట్లే భావించబడుతున్నది

ఇంతవరకు పరిష్కారానికి అడ్డుగా కన్పిస్తున్న విషయాలలో ఒకటైన లాభాల పంపిణీ విషయం ఈ సమాలోచనలలో తేలు ఎత్తి లేదని తెలుస్తున్నది పూర్వం ఈ నూనె అమ్మకాలవల్ల వచ్చిన లాభాలన్నీ తిరిగి దక్కాలని పర్షియా ప్రభుత్వం వాదిస్తూవచ్చింది అయితే నూనెకర విషయమై బ్యాంకుకు, పర్షియా ప్రభుత్వానికి ఇంకా సమాధానంకుదరలేదు ఈవిషయంలో బ్యాంకు కూడనలకు అంగీకరించడం అంటే పాలుకు 2245 మిలియన్‌ల పౌనులు నష్టపడటం అవుతుందని పర్షియా పత్రికలు వ్యాఖ్యానిస్తున్నాయి

బ్యాంకు, పర్షియా ప్రభుత్వాలు ఒప్పందానికి వచ్చిన మనోవిషయం నూనె ఉత్పత్తి ఇతోధికంగా జరగవలసివున్నదన్న విషయాన్ని గుర్తించింది సంవత్సరానికి 5, 10 మిలియన్‌ల టన్నుల నూనెను ఉత్పత్తి చేయడం అయితే, ఇతరదేశాల సహాయంతో నిమిత్తంలేకుండానే పర్షియా ఉత్పత్తి చేయగల్గుతుంది కాని భారీ ఎత్తున అయితే విదేశాలనుంచి సాంకేతిక నిపుణుల సహాయం అవసరం అవుతుంది పర్షియా బ్రిటిష్ నిపుణులు అయితే కాకు ఒప్పుకోవని భావిస్తుంగా చెప్పివేసింది ఆస్ట్రేలియా, న్యూజిలాండువారిని తెస్తే, అందుకు తన అభ్యంతరం ఏమీ లేదంటున్నది ఇక ఇట్టి భారీఎత్తు ఉత్పత్తి విషయములో బ్యాంకు సర్వాధికారాలు తనకు వుండాలని కోరుతున్నది అందువల్ల తనవిషయంలో ఒక నిర్ణయం ఇంకా కుదరలేదు గాని, ఇరానియన్ జాతీయ అధికారవర్గంయొక్క పెత్తనాన్ని నూనెసరులమీద నుత్తించే పక్షములో, ఈ అవరోధాన్ని గడవడం అంత కష్టం ఏమీలేదు.

'పాకిస్థాన్‌పట్ల మహాసభ వైఖరి ప్రజలకు నచ్చలేదని తేలింది'

ఎన్నికల ఫలితాలను సమీక్షిస్తూ కార్యవర్గ సమావేశంలో డా॥ ఖరే అంగీకారం

న్యూఢిల్లీ, మార్చి 1. "పాకిస్థాన్‌పట్ల హిందూమహాసభ ప్రతిపాదించిన వైఖరి ప్రజలకు నచ్చలేదని ఎన్నికల ఫలితాలు నిరూపించినవి," అని అఖిలభారత హిందూమహాసభాధ్యక్షుడు డా॥ ఎన్ బి ఖరే నేడిక్కడ జరిగిన మహాసభ కార్యవర్గ సమావేశంలో అంగీకరించారు

అయితే దీనికి కారణం హిందూ మహాసభకూటమి బొత్తిగా దెబ్బకానీ, పని చేసినట్లుకాని, పరిశ్రమలుకాని లేక పోవటమేనని అయినఅన్నారు అన్ని పార్టీలకన్నా ఈ అవకాశాలు కాంగ్రెసుకు ఎక్కువగా ఉన్నందువల్ల ఆ పార్టీకి అంత గెలుపును సాధించిందనీ, గ్రామాల్లో ప్రభుత్వాకారం కూడా కాంగ్రెస్ తరఫున ఉపయోగింపబడ్డదనీ అయన అన్నారు

కాంగ్రెసేతరపక్షాలన్నిటిలోనూ కమ్యూనిస్టులకే విశేష విజయాలు వచ్చినందుకు కారణం చెపుతూ, ఆ పార్టీ ఒక్కదానికే స్పష్టమయిన స్వతంత్ర కార్యక్రమం ఉన్నదనీ, మిగిలిన పార్టీల ఆర్థిక కార్యక్రమాలు దాదాపుగా కాంగ్రెసు కార్యక్రమానికి సమర్థనీయ అయిన అన్నారు

గుజరాతులో క్షామం

బొంబాయి, మార్చి 1: ఉత్తరగుజరాతులోను కాంగేష్ లోను 1951-52 సం లో మౌనివారిణ పనులకై రూ. 1 కోటి 17 లక్షలు ఖర్చు అనుమతి అంచనా వేయబడినట్లు నేడు రిజర్వ్ బ్యాంకు లెక్క వివరములను ప్రకటించింది

బాల సుధ
శ్రీ పాదకృష్ణమూర్తిశాస్త్రి అండ్ సన్స్ రాజమండ్రి.
నం 10, గణపతిముదలియర్ స్ట్రీట్, రాయపేట, మద్రాసు 14

హైద్రాబాద్ మంత్రివర్గం

7 న ప్రమాణస్వీకారం?

హైదరాబాదు, మార్చి 1 బూర్గుల రామకృష్ణ రావుగారు అధినాయకుడుగా హైదరాబాదు మొదటిమంత్రి వర్గం ఈ నెల 7-వ తేదీనాడు పదవీ స్వీకారం చేయబోతున్నట్లు సమ్మతంగా తెలుస్తున్నది. సంస్థాన శాసన సభ 27-వ తేదీనాడు తొట్టతొలిగా సమావేశమై, 1952-53 సంవత్సరానికి తాత్కాలికబడ్జెట్టును ఆమోదిస్తుంది.

మల్లాడీగారు తమ మంత్రివర్గం రాజీనామాను 5-వ తేదీనాడు హైదరాబాదు రాజప్రముఖుకు సమర్పిస్తారు కొత్త మంత్రివర్గం ఏర్పరచమని రాజప్రముఖుగారు 6-వ తేదీనాడు శాసన సభలో మెజారిటీ పార్టీనాయకుడైన బి రామకృష్ణ రావుగారిని కోరుతారు

కొత్త స్పీకరును సభవారు ఎన్నుకొనేదాకా, సభ కార్యక్రమాన్ని యథావిధి నడుపుకొనూ వుండడానికై రాజప్రముఖ్ ఒక తాత్కాలిక స్పీకరును నియమిస్తారు

తమ మంత్రివర్గంలో ఎవరెవరిని ఏయే పరిపాలనాశాఖలు ఇవ్వాలో రామకృష్ణ రావుగారు ఇంకా ఏమీ నిర్ణయించుకోలేదు ఈ విషయంగా వారు ఈ దినం ప్రజాకాంగ్రెసు అధ్యక్షుడు బిందూగారితో మాట్లాడారు

హైద్రాబాదు అసెంబ్లీలో కమ్యూనిస్టేతర ప్రతిపక్షం

హైదరాబాదు, మార్చి 1: హైదరాబాదు శాసనసభకు మొన్నటి ఎన్నికల్లో ఎన్నికైన పోలీసుపార్టీ సభ్యులూ, పెజంట్స్ అండ్ వర్కర్స్ పార్టీ సభ్యులూ, స్వతంత్రులూ అందరూ చేటిదినం సమావేశమై, హైదరాబాదు శాసనసభలో కమ్యూనిస్టేతర ప్రతిపక్ష కూటాన్ని ఏర్పాటు చేయుటకు నిశ్చయించారు

ఈ విశ్వ సంఘటనకు ఒక కనీసపు ప్రణాళికనూ, దీని లక్ష్యాలక్ష్యాలనూ, నియతు నిబంధనాలనూ నిర్ణయిస్తూ ఒక తుదిపాయిదా తయారు చేయడానికి కూడ నిశ్చయించ బడింది. ఈ సమావేశానికు గూర్చిన వర్తమానం ఈ 6-వ తేదీనాడు సమావేశం కానున్న పార్టీలో మజ్లిస్ పార్టీలవారందరూ పరిశీలించారు

చేటి సమావేశానికి హైదరాబాదు పోలీసు పార్టీ అధ్యక్షుడైన బి యస్ సుబహదేకరుగారూ, పి. డబ్ల్యు పార్టీ కార్యదర్శి రైన ఉద్దవరావుగారూ, (స్వతంత్ర) కిరణ్ గౌడుగారూ, ఇంకా కొందరు పాల్గొన్నారు.

తమ కూటంలో చేరమని యీ వర్గం వారు షెడ్యూల్ జాతుల వెడెరేషన్ను కూడా కోరుతారట.

వైద్య చికిత్సలకు సమష్టిసహాయసంఘం

భారతదేశంలో ప్రప్రథమసంస్థ

రాజకోట, ఫిబ్రవరి 29: సౌరాష్ట్రలో మొదటిసారి వచ్చే ఏప్రిలు 1 తేదీ నుండి సమష్టి వైద్య సహాయ సంస్థ కొటి ఏర్పాటుచేస్తోంది నెలకు రూ 100 లు కంటె తక్కువ సంపాదించేవాళ్లు నెలకు రూ 1 చొ॥ యున్నా రూ 100 కంటె ఎక్కువ ఆర్జించేవాళ్లు నెలకు రూ 2 చొ॥ యున్నా యీ వైద్యసహాయసంస్థకు చెల్లించినట్లయితే అటివారికి కావలసినంతగా వైద్యసహాయం అందుతుంది

ఈ పథకం ప్రకారం ఒక కుటుంబానికి సంవత్సరానికి 1,25,000 రూపాయలు అవుతుంది అందులో గవర్నమెంటు రూ 42,000 భరిస్తుంది ఈ సంస్థ స్వయంపోషకంగా నిర్వహింపబడుటకు భారతదేశంలో ఇటువంటి సంస్థ యిదే మొదటిది మూడువేలమంది సభ్యులు గల ఆదనపు భాగాన్ని మూడు కక్షపడి పనిచేసే నిపుణులకు చాలామంది వారికి ఉచిత వైద్యసహాయం చాకట్టు పనులు చేస్తారు ఇంధ్లండులోనున్నట్లు రోగిదగ్గిరి వస్తే వారికి మందు పనులు కూడా చాకట్టు ఏమీ పుచ్చుకోకుండా చేస్తారు

సౌరాష్ట్రి రాజప్రముఖు సోదరుని ఆయుధాలు

జిల్లాపోలీసు అధికారి అధీనం చేయబడినవి

రాజకోట, ఫిబ్రవరి 29: సౌరాష్ట్రి రాజప్రముఖు ఆయిన వజీరుకు రాంసాహెబ్ యొక్క అన్నగారైన మహారాజా ప్రభాసినంహజీ తన్నుకు తన ఆయుధాలను తేకుండ పోలీసు వారి దివిజనల్ జిల్లా పోలీసు సూపరింటెండెంటు వద్ద హవాలాలో ఉంచబడుటకై ఒప్పజెప్పబడెను ఒకరకము సైజు గొట్టాంగల రివాల్వర్లు పిస్తోళ్లు కర్రెలు ఆగ్నేయాస్త్రములను సౌరాష్ట్రిలోని సామంత ప్రభువులెవ్వరూ తమ వద్ద ఉంచుకోకూడదని యిటీవల ఒక ఉత్తరవు జారీ చేయబడింది కాగా ప్రభువుకూడా నిన్న తన వద్ద ఉన్న ఆయుధాలను పోలీసు అధికారులకు ఒప్పగించారు

భావనగరులో ఆయుధాలు, మందుసామగ్రి తోటాలుగల కొన్నిటిని పోలీసులకు కొరికారు వీటిలోని ఆయుధాలు బొంబాయిలో కొనబడినట్లుగా తెలుస్తోంది అందువల్ల బొంబాయిలోని తుపాకుల వర్తకా ఆయుధాలు అమ్మే షాపులలోని రికార్డుపుస్తకాలను పోలీసు అధికారులు తనిఖీ చేస్తున్నారు

కె. సంతానంగారి పదవీ స్వీకారం

కీలా, మార్చి 1: వింధ్యప్రదేశ్ కొత్తలెఫ్టినెంటుగవర్నరుగా శ్రీ సంతానం గారు నేడు ప్రమాణాలు చేసి పదవిని స్వీకరించారు. జడ్జీయుల్ కమీషనరు హౌజ్ అక్ కృష్ణగారియధుట సంతానంగారు ప్రభుత్వ ప్రమాణం చేశారు కొత్తగా ఎన్నికయిన అసెంబ్లీసభ్యులు, అధికారులు అనధికారులు ప్రముఖులు హాజరైనారు. విద్యాప్రకటన కమీషనరు శ్రీ. వి. ఎ కిర్బాయాలు నేడు తెలుపవలసిన భారీపెక్షి బొంబాయి కార్యాలు కేంద్ర ప్రభుత్వానికి కలహాలకు రీజియనల్ కమీషనరుగా త్వరలోనే అధికారం స్వీకరిస్తారు.

'కాంగ్రెస్ పునర్నిర్మాణ బాధ్యత పూర్తిగా కాంగ్రెస్ వారిదే'

కృషికిపార్టీ నాయకుడు రంగాగారి ప్రకటన

మద్రాసు, మార్చి 2 "నేను ఇప్పుడు కాంగ్రెసులోలేను కాంగ్రెసు బయట ఉన్నాను అందువల్ల కాంగ్రెసు పునర్నిర్మాణ వ్యవహారమంతా కాంగ్రెసు వాయకులకు సంబంధించిన బాధ్యతే అయి ఉన్నది" అని అఖిల భారత కృషికార్ లోక్ పార్టీ నాయకుడు ఎన్ జి రంగాగారు నేడు ఆంధ్రపత్రికి ప్రతినిధికి చెప్పారు కొత్తవారికి చోటు ఇవ్వడానికి సుముఖత్వంతో ఆంధ్ర కాంగ్రెసు కార్యవర్గం రాజీనామా నిచ్చినదనీ, వెళ్ళిపోయిన కాంగ్రెసు వారెవరైనా బాధ్యతను స్వీకరించి సంస్థను నిర్వహిస్తారేమోనని నిమిత్త మాత్రంగా నేనూ అన్యజనులుగా ఉన్నామనీ, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు నీలం సంజీవరెడ్డిగారు చెప్పినదాన్ని మీరు చెప్పగల్గిందేమైనా ఉన్నదా అని మా ప్రతినిధి అడిగిన ప్రశ్నకు రంగాగారు పై విధంగా సమాధానమిచ్చారు

ప్రజాస్వామ్య శక్తుల సమీకరించి కమ్యూనిస్టుల పెదుర్పడానికి మంత్రి వర్గం స్థాపించడమంటే సౌరాష్ట్రాను నేనూ కాంగ్రెసులో చేరిపోవడమే అ పనికి సుముఖంగానా అని మా ప్రతినిధి అడగ్గా రంగాగారు ఇల్లా చెప్పారు:- సుమ ప్రజాస్వామ్యాన్ని బలపరచడానికి ప్రజాస్వామ్యం వాయకర్తల ద్వారా ప్రజల ఆర్థిక సాంఘిక పరిస్థితులను బాగు చెయ్యడానికి, ప్రజల ధృతిని వృద్ధిపరచడానికి నేనూ నా మిత్రులూ ఒక ప్రయత్నం చేయదలచుకున్నట్లయితే దీన్ని సంబంధాలకు అతీతంగా కాంగ్రెసు వారు చెయ్యవచ్చు. కాంగ్రెసు పునర్నిర్మాణ బాధ్యత పూర్తిగా కాంగ్రెసు వారిదే. మీరు కష్టపడి పనిచేస్తే నిరుద్యోగుల కైన మీ పోరాటములకు చాలామందికి చేరినిండా పని కల్పించగలరు వస్తూత్పత్తి సంస్థలువల్ల గాని గారడీలవల్ల గాని జరగదు కష్టపడి పనిచేస్తేనే పరుగు ఉత్పత్తి అభివృద్ధి అవుతుంది ప్రజల సహాయంతో నే ప్రభుత్వము తలపెట్టిన ప్రాజెక్టులను అమలుపరచగలదు పంచవర్ష ప్రణాళిక కొనసాగవలెనంటే ప్రజల కి ప్రయోజనకారి కావాలి. ఈ ఫ్యాక్టరీలో భారతదేశ మందలి అనేక ప్రాంతాలవారు చేరి పనిచేయడం కాకు సంతోషకరంగా ఉంది ఈ అయిదుకుటుంబాలే మనకు స్వాతంత్ర్యం యిచ్చింది మన ఆర్థిక పరిస్థితులనూ అయిదుకుటుంబాలలో నే పరిష్కరించాలి. వివిధప్రాంతాల భారతీయులు కలిసి పనిచేస్తే మన తంత్రంలోని భాగాలు - ఫ్యాక్టరీలోని అయా భాగాల పని బాగుంటేని మొత్తం పరిశీలించి చూచాడు,

దేశసంపద అంటే వెండిబంగారాలు కావు

రైల్వే ఇంజనుల ఫ్యాక్టరీ కార్మికులకు నెహ్రూ ఉద్బోధ

చిత్తరంజన్, మార్చి 1: రైల్వే ఇంజన్లు తయారుచేయుటకై అవసరాలు సమీపమున ఇండియా ప్రభుత్వమువే నిర్మింపబడిన చిత్తరంజను ఫ్యాక్టరీ నిర్మాణమునకు రూ 14 కోట్లు ఖర్చు అయింది ఈ ప్రాజెక్టుపని పూర్తి అయిన యీ సందర్భములో భారతి ప్రభుత్వ ప్రధాని పండిత నెహ్రూగారు నేటి పాయంకాలం అవధికారీత్యా యిచ్చుటకు వచ్చారు బెంగాలు ముఖ్యమంత్రి డా బి సి రాయిగారు, కార్మికుల ప్రధాని షేక్ అబ్దుల్లాగార్లు విమానాశ్రయంవద్ద స్వాగతం యిచ్చారు

ఇచటి కార్మికులు ఫుట్ బాలు ఆటలు ఆడుకుని మైదానంలో కార్మికుల సమావేశంలో ఉపన్యసిస్తూ నెహ్రూగారు యిలా అన్నారు: దేశసంపద అంటే వెండిబంగారాలు కాదు వస్తు సామగ్రులను ఉత్పత్తి చేసే ఫ్యాక్టరీలలో పనిచేసినా పొలంలో పని చేసినా వస్తూత్పత్తికోసమే మీరు కష్టపడి పనిచేస్తే నిరుద్యోగులైన మీ పోరుదులకు చాలామందికి చేతినిండా పని కల్పించగలరు వస్తూత్పత్తి సుంత్రులకల్ల గాని గారడీలవల్ల గాని జరగదు కష్టపడి పనిచేస్తేనే పరుగు ఉత్పత్తి అభివృద్ధి అవుతుంది ప్రజల సహాయంతో నే ప్రభుత్వము తలపెట్టిన ప్రాజెక్టులను అమలుపరచగలదు పంచవర్ష ప్రణాళిక కొనసాగవలెనంటే ప్రజల కి ప్రయోజనకారి కావాలి. ఈ ఫ్యాక్టరీలో భారతదేశ మందలి అనేక ప్రాంతాలవారు చేరి పనిచేయడం కాకు సంతోషకరంగా ఉంది ఈ అయిదుకుటుంబాలే మనకు స్వాతంత్ర్యం యిచ్చింది మన ఆర్థిక పరిస్థితులనూ అయిదుకుటుంబాలలో నే పరిష్కరించాలి. వివిధప్రాంతాల భారతీయులు కలిసి పనిచేస్తే మన తంత్రంలోని భాగాలు - ఫ్యాక్టరీలోని అయా భాగాల పని బాగుంటేని మొత్తం పరిశీలించి చూచాడు,

కమ్యూనిస్ట్-ప్రజా పార్టీల పొత్తుకు కృషి

కృపలానీ అజయమోషల ఒప్పందం?

న్యూఢిల్లీ, మార్చి 1 అఖిలభారత స్థాయిలో కిసాన్ మజ్దూర్ ప్రజాపార్టీ, భారత కమ్యూనిస్టు పార్టీలు సహకరించడం భాయమే నన్నట్లుగా కనిపిస్తున్నదని యు పి పి కాంగ్రెసు విశేషాధి కారి అయిన పి. కాయిపనకు ఆచార్య కృపలానీ, కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి అజయఘోష్ మధ్యలో జరిగిన సంప్రదింపులు ఈ సహకారానికి దారితీసినదని ఆ విశేషాధి కారి సూచించాడు,

ఉభయ కాయకులూ ఆశయాలకు సంబంధించిన అంశాలమీద విస్తృతంగా చర్చించటమే కాక, ఇరువురు ప్రముఖులకు సంబంధించిన శత్రువులను గురించికూడా చర్చించారు, పార్లమెంటులోనూ, రాష్ట్ర శాసన సభల్లోనూ కూడా ఉభయపార్టీలూ కలిసి సంయుక్త వర్గాలను ఏర్పాటుచేసే విషయమై కూడా చర్చించారు

అజయఘోష్ ఇంకా కొన్నాళ్ళ పాటు ఢిల్లీలో ఉంటారు, అజయఘోష్ కృపలానీ మధ్య సహకారి కలుసుకునే అవకాశం లేకపోలేదు ముద్రాసు రాష్ట్రంలో కనిపించిన కార్యక్రమమిగాక ఉభయ పార్టీలూ కలిసిన ఒప్పందం ఈ రాజకీయ సంస్థానాలకు పురి కొల్పినట్లు కనిపిస్తున్నది.

మొత్తానికి కె యం. పి. కమ్యూనిస్టు సంయుక్తవర్గం పార్లమెంటులో రెండో పెద్దపార్టీగా ఏర్పడేట్లు కనిపిస్తున్నది

ప్రాంతీయ సైన్యోద్యోగులు

పాత ఉపాధుల రక్షణ

న్యూఢిల్లీ, మార్చి 1 ప్రాంతీయ సైన్యంలో పనిచేసే వారికి రక్షణ కల్పించే ప్రాంతీయసైన్య (సవరణ) బిల్లును పార్లమెంటు తుదిరూపు దాల్చింపనుంది.

ఇకపై ఉద్యోగాలలో ఉంటూ ప్రాంతీయ సైన్యంలో చేసినవారి విషయంలో ఆ సైన్యంలో పనిచేయుటకు నిర్ణీత కాలపరిమితి ముగియగానే ఆయా మూలాల వారిని తిరిగి విధిగా ఆయా ఉద్యోగాలలో చేర్చుకొనవలసి ఉంటుంది. వారి ఉద్యోగ పరిస్థితులకు కూడా ప్రమాదం ఏర్పడక కలుగకూడదని ఈ బిల్లు విధిస్తున్నది. ఆ విషయంగా వ్యవహరించడానికి యజమానులు నిరాకరించే పక్షంలో ఆ కేసులను ప్రభుత్వం నిర్ణయించే అధికారులకు తీసికెళ్లవలసి వస్తుంది.

తూర్పు పాకిస్తానులో పోలీసులపై కాల్పులు

ఒక కానిస్టేబిలు మరణం:

కరాచీ, మార్చి 1: తూర్పు పాకిస్తానులో బారాయణగంజిలో ఇంగ్లీషు హైస్కూలు హైస్కూలు హెడ్ మాస్టరు స్కూలుద్రవ్యం అపహరించిం దనే కారణంచేత ఆమెను అరెస్టుచేసి కోర్టు విచారణకై తీసికొనివచ్చారు ఉర్దూతోబాటు బెంగాలీ భాషను కూడా రాజభాషగా ఉండవలెనే ఆందోళన తూర్పు బెంగాలులో విజృంభించింది ఆమెను యీ ఉద్యమసందర్భంలో ఆక్రమంగా అరెస్టుచేశారని నీ, ఆమెను విడిచిపెట్టవలెనని పెద్ద జనసమూహముచేరి గగ్గోలు చేసింది ఒక పోలీసు కానిస్టేబిలుపై తుపాకితో పేల్చగా అతడు మరణించాడు ఇంకొక పోలీసుఉద్యోగికి తీవ్రగాయము లయ్యాయి ఢాకాకు 10 మైళ్ళ దూరంలో బారాయణగంజ్ ఉంది ఈ తుపాకికాల్పులకు కూర్చి పాకిస్తాను ప్రభుత్వం నేడొక ప్రకటనచేసింది తూ బెంగాలు ముఖ్యమంత్రి నూరుల్ అమీను యీ విషయమై ఒక ప్రకటనయిలా చేశారు భాషా వివాదంతో నే మనతో తూర్పుపాకిస్తాను ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి జరుగుతున్న అల్లరులను శాంతిని సెలకొల్పుటకు పాకిస్తాను ప్రజలందరూ తోడ్పడవలసి వస్తే కోరుకున్నాను మైమన్సింగులో పోలీసులు చాలా ఇండ్లు పోడాచేశారు ఆనందమోహన్ కాలేజ్ ప్రొఫెసరుతో కొందరిని పోలీసులు అరెస్టుచేశారు ముఖ్యమంత్రి శ్రీజనవరి 24 నేడిచి చెప్పిన ఉపన్యాసం కాగితాలమీద అచ్చువేసి వేలకొలది కాగితాలూ విమానాల నుండి క్రింద పడవేశారు నిన్న టి మంచి యింతవరకు 115 మందిని అరెస్టుచేశారు ఢాకాలో అల్లరి తమీరేపు డాక్కా విశ్వవిద్యాలయాన్ని మూసివేయడమున్నూ పోలీసులు విద్యార్థులపై యిటీవల తుపాకులు కాల్పుడమున్నూ అయం క్షమని గర్హిస్తూ అ. భా. విద్యార్థిసమితి నేడు లాంఛాయిలో తీర్మానంచేసింది అరెస్టు చేయబడిన విద్యార్థులను విడుదల చేయు వరకు సమ్మె తీర్మానం చేశారు,

మంచూరియాపై విమానదాడులు

వాషింగ్టన్‌తో అట్లీ ప్రభుత్వ ఒప్పందం

లండన్, మార్చి 1: యూఎస్ఎస్ఆర్ మంచూరియాలో ఉన్న తైశాన్ కారాలపై విమానదాడులు జరిపే విషయమై అట్లీ ప్రభుత్వం కాబినెట్‌తో చేసుకున్న ఒప్పందపు వివరాలు బయటపడినవి ప్రధాని అట్లీ కార్యాలయం నేడు చెల్లడించింది కాబినెట్ సంబంధించిన కాగితాల్లో ఆ ఒప్పందాన్ని గురించిన వివరాలు నే కాక మరిన్ని, ముఖ్య విషయాలు కూడా వున్నందువల్ల వాటిని ప్రచురించడానికి వీలు కాకపోలేదని ఆ ప్రకటన చెల్లడించింది అయితే ఆ కాగితాలకు ఉదహరించిన కూర్చు ప్రధానికి ఉన్నదని ఆ ప్రకటనలో ఉత్తరించింది.

కిందటివారం పార్లమెంటు సభలో అట్లీ మాట్లాడుతూ, పై ఒప్పందాన్ని గురించి ప్రస్తావించగా, అట్లా ఉపయోగించడానికి యేర్పడ్డ సభ్యులు కెనాక్ సభలు చేశారు.

కౌలూన్ వీధులలో సంకుల సమరం

హాంకాంగ్, మార్చి 1: కౌలూన్ వీధులలో శుక్రవారం సాయంత్రం 5 గంటలవేళ కొందరు పెద్దబాబులు పెరుగుతూ పోలీసులతో 2 గంటలవేళ సంకుల సమరం సాగించారు. కర్రలూ రాళ్లు వెదికి ఏరివుండినవే బాటిల్లు బరువు ప్రయోగించారు. క్రిందటి సంఘటనలో అగ్నిప్రమాదంవల్ల నిరాశ్రయులై పోయిన ఇళ్ళకు చెందినవారు కొందరు పోలీసులకు సహాయం చేసే నిమిత్తం కౌంటన్ నుండి ఒక పోలీసు సంఘం రానున్నదని విని తమ వైరియులు కౌలూన్ సెక్టార్‌లో గుమిగూడారు. కాని ఆ పోలీసుసంఘం అనుకున్న ప్రకారం రాకపోయేసరికి ఈ రెండు వేలమంది వైరియులు మళ్లీకూడా ఒకరికొకరు ఎదురుపడినారు వారిమధ్య కొద్దసేపు పరస్పర సంఘర్షణ జరిగినది. ఇరువురు పరస్పరం కర్రలు, రాళ్లు, బాటిల్లు విసిరారు. ఇరువురు తీవ్రగాయపడిన తర్వాతనే పోలీసులు జోక్యం కలుగజేసుకున్నారు. ఈ సంఘటనలో 13 మంది గాయపడినట్లు తెలిసినది. అరుగురిలో ఉంచినట్లు ప్రకటించబడినది.

సింధ్రీ ఎరువుల ఫ్యాక్టరీ

నవ్యాధ్యాయం

రాజేన్‌బాబు సందేశం

న్యూఢిల్లీ, మార్చి 3: భారతదేశం ఆర్థికాభ్యుదయంలో సింధ్రీ ఫ్యాక్టరీ నిర్మాణంతో ఒక కొత్త అధ్యాయం ప్రారంభమైనదని రాష్ట్రపతి రాజేంద్రబాబు నేడు ఆ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవ సందర్భంలో ఒక సందేశాన్ని పంపుతూ అన్నారు

ఆసందేశం తదితరంగా వుంది సింధ్రీ ఫ్యాక్టరీ నిర్మాణంతో భారతదేశ ఆర్థికాభ్యుదయ చరిత్రలో కొత్త అధ్యాయం ప్రారంభమైంది ఇంతటి పెద్ద ఎరువుల ఫ్యాక్టరీ ఆసియా మొత్తం మీద ఎక్కడా లేదు క్రమంగా ఇది ముఖ్య కర్మాగారాల పరిశ్రమలకు అభివృద్ధికి మూల స్తంభంగా పరిణమిస్తుందనడానికి అనుమానం ఏమీ లేదు ఇక ఇప్పట తయారయ్యే ఎరువులవల్ల దేశం వ్యాకపాయకరంగా అభివృద్ధిలోకివచ్చి, ఆహార స్వయంపోషకత్వానికి దుంచేస్తున్న కృషికి ఎంతో దోహదంలభించే సూచకాలు వుంది అదీకాక, ప్రభుత్వం ప్రారంభించిన పరిశ్రమలలో ఇది పెద్దది, కొనసాగే అయిదుంపెట్టుబడి సూచా దీనికి దుంచి ప్రాముఖ్యాన్ని యిస్తున్నది. ఇప్పుడు యీ ఫ్యాక్టరీలో పనిప్రారంభం అవుతున్న యీ సందర్భంలో యీ ఫ్యాక్టరీ, అందులోని పనివారికి సుఖాన్ని, విజయాన్ని నేనుఆకాంక్షిస్తున్నాను. ఈ ఫ్యాక్టరీనిర్మాణంలో చెప్పదగు పాత్రగా పున్న అనేకమంది నిపుణులకు యీ సందర్భంలో భారతదేశం తరఫున ధన్యవాదాలు అర్పిస్తున్నాను.

ఏ. ఐ. సి. సి లో హైద్రాబాద్‌కు ప్రాతినిధ్యం

ఉపసంఘంవారి సిఫార్సు

హైదరాబాదు, మార్చి 1: హైదరాబాదు అఖిలభారత కాంగ్రెసు సంఘానికి జరలోని అన్ని ప్రదేశ సంఘాలతోనూ సమానమైన సంపూర్ణ ప్రతిపత్తి ఉండాలనీ, ఇందులోనే జరగవున్న ఆ భా. కాం సంఘ సమావేశంలో హైదరాబాదుకు తగినంత ప్రాతినిధ్యం ఉండాలనీ సంస్థాన కాంగ్రెసు పునర్నిర్మాణ, పునరుజ్జీవనాలకై హైదరాబాదు ప్రదేశ కాంగ్రెసు కార్యకర్తలవారు నియమించిన పంచతత్వ ఉపసంఘం వారు సిఫార్సు చేసినట్లు తెలుస్తున్నది.

ఆ ఉపసంఘంవారు ఇంకా తమ సిఫార్సులను కూడా చేసినట్లు తెలిసింది: (1) ఇదివరకు చెల్పబోయే కాంగ్రెసు సభ్యులకుగురించి విచారణ జరిపినట్లయితే (2) ఏ మంత్రిగాని ఏ కాంగ్రెసు సంఘంలోనూ పాలకవర్గ సభ్యులుగా ఉండకూడదు. (3) ప్రదేశకాంగ్రెసు కార్యనిర్వాహక వర్గంలో ఉండబోవు మంత్రుల సంఖ్యను కనీసం మంత్రుల కనీస సంఖ్యకు సమానంగా చేయడం (4) పై మంత్రి పదవిని నిర్వర్తించుటకు తగినవారిని ఎన్నుకోవడం

మంత్రుల కనీస సంఖ్యలో ఖాళీ స్థానాలకు నిర్వాణానికి అవకాశం కలదేనే, ప్రాంతీయ కమిటీల ప్రదేశం పెట్టుకోవలసినదే ముంచినవి కూడ ఆ ఉపసంఘం కలవా యిచ్చింది.

ఉస్మానియా విశ్వవిద్యాలయ భవిష్యత్తు

కౌన్సిల్ తీర్మానం

హైదరాబాదు, మార్చి 1: ఉస్మానియా యూనివర్సిటీ కౌన్సిలుకాకు కైన భాగ్యనగర అధ్యక్షులు కె. బాలాచారి గారి అధ్యక్షతన నేడిక్కడ సమావేశమై, భారత ప్రభుత్వానికి ఉస్మానియా యూనివర్సిటీ పేర్కొనబడ్డ సభ్యత్వ విశ్వవిద్యాలయంగా మార్చేందుకు సంకల్పించుకొన్న విషయాన్ని పరిశీలించి తీర్మానించారు అటువంటి ప్రతిపాదనకు కౌన్సిలువారికి తెలిపి, వారిచే సమ్మతి కొన్నట్లు నిమ్మట ఈ విషయమై అంతిమ నిర్ణయం చేయడం కార్యక్రమాన్ని ఒక తీర్మానం ఆమోదించినట్లు తెలిసింది

స్టేట్ కౌన్సిల్ ఎన్నికకు కాంగ్రెస్ అభ్యర్థులు

హైదరాబాదు, మార్చి 1: స్టేట్ కౌన్సిలు ఎన్నికలకు కాంగ్రెసు అభ్యర్థులను నిర్ణయించడానికై హైదరాబాదు ప్రదేశ కాంగ్రెసు ఎన్నికల సంఘంవారు ఇవాళ కాకి ఇక్కడ విందూగారి అధ్యక్షతన సమావేశమయినారు. ద దాపు 30 పేర్లు యీ సమావేశ విచారణకు వచ్చాయి ఒక కాలీమీద్దా, డి డి ఇబ్రాహీయాలాల్ పేర్ల విషయంలో ఈ ఎన్నికలసంఘం వారు సర్వాత్మికా పిరాళి (పాయుపై యున్నట్లు తెలుస్తున్నది పోటుకాన్సులలో హైదరాబాదుపారికి కనిపించి 11 స్థానాలు పోగే, ముగురు తొమ్మిదింటికి తమ అభ్యర్థులను ఈ ఎన్నికల సంఘంవారు తిరిగి 8 వ తేదీ వారు సమావేశములు నిర్ణయిస్తారు.

నిజాం ఉద్వాసనకు సోషలిస్టుల పట్టుదల

భాషాప్రయుక్త విభజనపట్ల పార్టీ అభిప్రాయం

హైదరాబాదు, మార్చి 1: నిజాం ఉద్వాసనకు నిరాకరుచేస్తూ ఒక తీర్మానాన్ని సోషలిస్టుపార్టీ హైదరాబాదు శాఖవారు ప్రతిపాదిస్తుందని హైదరాబాదు సోషలిస్టుపార్టీ అధ్యక్షుడు బి యస్. సుబహదేకరుగారు ఒకగోష్ఠిలో ఇవాళ ఇక్కడ వెల్లడించారు "ఒకవేళ ఏ కారణంచేతనైనా ఈ తీర్మానాన్ని స్వీకరుంచ తోసిపుచ్చినట్లయితే, పార్లమెంటులో ఈ తీర్మానాన్ని ఉపసంహరించవలసిందిగా సోషలిస్టులు పార్లమెంటులోని తమ పార్టీ సభ్యులను కోరుతారని కూడ ఆయన చెప్పారు.

సంస్థానాన్ని విభజించే విషయంలో మాత్రం సిద్ధాంతరీత్యా మాకు సుముఖులై ఉన్నప్పటికీ తెలంగాణాలోనూ, ముద్రాసు రాష్ట్రంలోని ఆంధ్రజిల్లాలలోనూ కమ్యూనిస్టులు గడించియున్న బలమును బట్టి ఇప్పట్లో కమ్యూనిస్టేతర ప్రతిపక్ష పార్టీలవారు సంస్థాన విభజనకు పట్టు పట్టరని తోస్తున్నది

పోచా గౌడుహత్యను గురించిన వదంతులు

నుంచిర్యాల, ఫిబ్రవరి 26: శ్రీనివాస గౌడ్ అనే ఇతడు కొట్టుకు వారం రోజుల క్రిందట ఉచ్చి పడియుండిన పోలీసులు కార్యకర్త పోచాగౌడు హత్య చేయబడినట్టుగనుగూడా అనుకొంటున్నారు పోస్టుమార్టం పరీక్ష చేసిన కార్యకర్తగా పనిచేసిన వ్యక్తి ఆయన తలలో కలిగి గవర్నమెంటుగారికి పంపిన నివేదికలో పోలీసు అధికారులు పోచాగౌడు మరణానికి తగిన కారణాలు కనిపించలేదని తెలిపారు. ఈ సంబంధంగా ఇంతేగాక 6 గురు అరెస్టయినారు పోలీసు దర్యాప్తులు సాగుతున్నాయి.

పోచాగౌడు మరణానికి ఈ ప్రాంతపు రైతులు గోడుగోడుమంటున్నారు.

కేంద్ర, రాష్ట్ర ఎగువ శాసనసభల ఎన్నికలు

(1 వ పేజీ తరువాయి)

నిలుపుదేశాలు 500/- లు డిపాజిటు కట్టాలి రెంటికీ నిలుపుదేశాలు విడివిడిగా రెండు, డిపాజిట్లు కట్టాలి పెద్దయిన జాతులు పెద్దయిన తరగతులకు రెండు కట్టవలె చాలా డిపాజిటు మొత్తాలు రిజర్వు స్థానాలకు గాని గవర్నమెంటు ట్రబుళ్ళ, పబ్లిక్ ట్రబుళ్ళలో గాని శాస్త్ర గవర్నరు రిటర్నింగ్ ఆఫీసరుకు గాని చెల్లించవలసివుంటుంది.

కాపాదిరీత్వా జామి సేవన్ జాబులు చేయుచారి శాలూపు చేతు సమాదు అయిన కీటర్ల జాబితాను చూపించకుండ సింధిక్ కోర్టు అధికారం రిటర్నింగ్ ఆఫీసరుకు వుంది. కనుక అభ్యర్థులు నామినేషన్ పత్రంలోనూ తమ చేతుతకాదుఅయినట్టయితే వర్గసంతకాలను చేయుటకు ప్రయత్నం

నామినేషనుల పరిశీలన: పరిశీలన 1952 మార్చి 14 వ జరుగనుంది

ఉపసంహరణలు: మార్చి 17 తేదీ మధ్యాహ్నం 3 గంటలలోగా అభ్యర్థి త్వాలను ఉపసంహరించుకోవచ్చును. ఉపసంహరణకు నిర్ణయించిన సమయాలు రిటర్నింగ్ ఆఫీసరుకు ఖరీదుకు తొడుకుంది ఉపసంహరణ లేఖను అభ్యర్థి స్వయంగానాని, ప్రతిపాదకుడు, ఉపాదకుడు స్వాకారాని రిటర్నింగ్ ఆఫీసరుకు అందజేయవచ్చును. అభ్యర్థి అందించి విధిగా పూర్వకంగా అభిప్రాయం పొందిన విషయంస్వాకారాలు రిటర్నింగ్ ఆఫీసరుకు అందజేయవచ్చును.

ఓటింగ్: ఉపసంహరించుకోగా ఎన్నుకోబడిన స్థానాలకుమించి నిలబడ్డ నామినేషనుల సంఖ్య యెక్కువగా వున్న యెడల పోలింగు మార్చి 27 తేదీన పోలు కలుగుతుంది. ఆరోజు 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు, మధ్యాహ్నం 3 గంటలనుండి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతుంది. కొందరు ఎన్నికలకు పోలింగు జరుగుతుంది. కనుక ఆయా పోలింగు కేంద్రాలలో ఓటు వేయుటకు ప్రజా ప్రాతినిధ్యచట్టం నకు సవరించి రిటర్నింగ్ ఆఫీసరు పోటీలో నిలబడిన అభ్యర్థులకు ఓటర్లకు తెలిపేటట్టుగా పోటీలు పంపుతారు.

పైన ఉదహరించిన పారమీటరులు అన్నవే ఉపయోగించాలని శాసనంలో ఎక్కడా లేదు. నిర్ణీతపారమీటరులో పుంజేటట్లు కాకపోతే, పై పు చేసిన, వ్యక్తులు అన్నవేసిన పారమీటరులు చెల్లుతాయని చెప్పుకోవలసివస్తున్నదని కాని అందరికంటే చెలువు అభ్యర్థి స్వయంగానాని, ప్రతిపాదకుడు, ఉపాదకుడు స్వాకారాని రిటర్నింగ్ ఆఫీసరుకు అందజేయవచ్చును. అభ్యర్థి అందించి విధిగా పూర్వకంగా అభిప్రాయం పొందిన విషయంస్వాకారాలు రిటర్నింగ్ ఆఫీసరుకు అందజేయవచ్చును.

శాంతి భద్రతల సంరక్షణ

పోలీసు సిబ్బంది సేవ: గవర్నర్ ప్రశంస

మదరాసు, మార్చి 3: మదరాసు నగరపోలీసులు, ఫైర్ సర్వీసుదళాలు ప్రశంసార్హమైన సేవకై కొందరుపత్యులకు బహుకారాలను మదరాసు గవర్నరు శ్రీ భాగవతగారు సహోదరాజాగారు నిన్న సాయంత్రం బకింగ్హాం గ్రౌండ్సులో జరిగిన పరేడునందు బహూకరించారు.

గవర్నరుగారు పోలీస్ దళాలు ధైర్యసాహసాలు, ప్రభుత్వ భక్తి సేవాపటుత్వాలను, ప్రశంసిస్తూ శాంతిభద్రతల రక్షణ కార్యక్రమంలో ప్రజల సంపూర్ణ సహకారం కూడా అవసరమైనట్లు యిత్నించారాలని కోరారు పోలీసు ఉద్యోగులు ప్రభుత్వోద్యోగులు ప్రజలకు సేవలు యీ దిశలను చిత్తశుద్ధి చెప్పారు.

కొందరగగ సహకారాలు గారు కొందరు పోలీసు అధికార

రేడియో

మార్చి 4 మంగళవారం

విజయవాడ

ఉ. 7 తెలుగు వా. 7–15 మద్రాసు (వి) వరి 7 30 మద్రాసు వరి 8 ఆంగ్లము వా.

మ. 12–30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థుల కు హిందీపాఠము విద్వాన్ పేర్ వినోదిలాల్ (ప్రసంగం) 1 మద్రాసు (వి) వరి 1–30 మద్రాసు (వి) వరి 1–40 హిందీలో వా. 1 50 తెలుగు వా. 2 మద్రాసు (వి) వరి 2–15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు వరిగా పుస్తకాలు (ప్రసంగం) సంగీతవరిశుద్ధులు మల్లి (ప్రసంగం) (ప్రసంగం) 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు వరి మిండ్‌వాన్ వి కెంట్ శ్రీమతి ఆనందనాయకం న్యాయాల ప్రసంగం

సా. 5–30 కథలుంటాయి ఆనందరావు గారు (వి) 6 10 పాండవప్రకటనలు వాణిజ్యప్రకటనలు 6 20 A కథలుంటాయి (వి) 6 30 గ్రామము కార్యక్రమం కథనరేటు కిర్తన విశేషాలు కథలు పంతులవారి పాట పద్యపాఠాలు 7 తెలుగు వా. 7–15 సోషియాలజీ 7–30 సంగీతము ఏకపాత్ర (వి) 8 కథలుంటాయి, ఆకాశవాణి గ్రామం 8 30 మువ్వల వినోదకార్యక్రమం, ఫ్రెంచి 9 ఆంగ్లము వా. 9–15 కథలు విద్యార్థుల క్రోష్టక పద్యము

మద్రాసు (ఎ)

ఉ. 7 క్రొత్తగకథలు 7–15 తమిళము వా. 7 30 ఎ మందరేశన (గ్రామం) 8 ఆంగ్లము వా.

మ. 12 30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థుల కు (తమిళం) 1 మహాభారతంలోని భారతీయ సిద్ధాంతాలు (ప్రసంగం) మహాభారతము పాండవ్రాత్ర మహిమ 1 30 గీతమంతరి (వి) 1 40 హిందీలో వా. 1–50 ఫిల్మ్‌సంగీతం (వి) 2 తమిళము వా. 2 10 మద్రాసు (వి) వరి 2 15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు తమిళం 4 ప్రాథమికపాఠశాలా విద్యార్థులకు తమిళం 4 30 పాఠ్యక్రమసంగీతం

సా. 5 30 మువ్వల్పుడి ఆర్ వైద్యనాథన్ వయొలిన్ కి ఆంధ్రమాట వా. 6–10 ప్రాథమిక విద్యార్థులకు పాఠశాలకు సంబంధించిన వా. ఆంగ్లం 6 20 మి ప్ర కథలుంటాయి గ్రామం 7 తెలుగు వం కృష్ణమిశ్రమం ఆర్.కె.నారాయణ్ కథ 7 15 తమిళము వా. 7–30 పంచ చిత్రకథ తమిళం 7–40 కథలు 7 తమిళ విద్యార్థులకు అయ్యర్ కథలు (తమిళం) 8 ఆంగ్లము వా. 9 15 హిందీపాఠము 9–30 మద్రాసు (వి) వరి 10 కాత్యాయనీగీతం (వి)

మద్రాసు (వి)

ఉ. 7 తెలుగు వా. 7 15 కథలుంటాయి (వి) 7 30 మద్రాసు (ఎ) వరి –

మ. 12 కార్మికుల కార్యక్రమము 12 30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థుల కు విద్వాన్ వేణుగోపిచార్ (ప్రసంగం) హిందీపాఠము 1 గీత మాధవి (వి) 1–30 ఆంగ్లము వా. 1–40 పిల్లల కథలు 1–50 తెలుగు వా. 2 మద్రాసు (వి) వరి 2–15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు వరిగా పుస్తకాలు (ప్రసంగం) సంగీతవరిశుద్ధులు మల్లి (ప్రసంగం) 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు వరి మిండ్‌వాన్ వి కెంట్ శ్రీమతి ఆనందనాయకం న్యాయాల ప్రసంగం

సా. 5–30 కథలుంటాయి ఆనందరావు గారు (వి) 6 10 పాండవప్రకటనలు వాణిజ్యప్రకటనలు 6 20 A కథలుంటాయి (వి) 6 30 గ్రామము కార్యక్రమం కథనరేటు కిర్తన విశేషాలు కథలు పంతులవారి పాట పద్యపాఠాలు 7 తెలుగు వా. 7–15 సోషియాలజీ 7–30 సంగీతము ఏకపాత్ర (వి) 8 కథలుంటాయి, ఆకాశవాణి గ్రామం 8 30 మువ్వల వినోదకార్యక్రమం, ఫ్రెంచి 9 ఆంగ్లము వా. 9–15 కథలు విద్యార్థుల క్రోష్టక పద్యము

మద్రాసు (ఎ)

ఉ. 7 హ్యాగగకథలు 7–15 తమిళము వా. 7 30 ఎ మందరేశన (గ్రామం) 8 ఆంగ్లము వా.

